# వరమాల



అందంగా, పొందిగ్గా ఉండే ఆ చిన్నడాబా ఇల్లు అద్దెకు ఇవ్వబడుతూ ఉంటుంది. అందులోకి ఎందరో వచ్చారు. ఎందరో పోయారు. ఆ ఇంట్లో ఎవరు అద్దెకు దిగినా పక్కింట్లో ఉండే కమలమ్మ వాళ్ళతో స్నేహం కలుపుకొని వాళ్ళింట్లో ఆ పనీ ఈ పనీ చేసిపెట్టి కూరో నారో మిగిలితే పిల్లలకని పట్టుకెడుతూ ఉంటుంది. ఆమె భర్తకు ఉద్యోగమేమీలేదు. ఆరుమంది పిల్లలతో వాళ్ళు ఎలా బ్రతికేదీ బయటి వాళ్ళకు తెలియదు తెలుసుకోవాలన్న కుతూహలం ఎవరికీ లేదు. అయినా పేదవాళ్ళ గురించి తెలుసుకోడానికి, చెప్పుకోడానికి ఏముంటుంది ?

ఈ కథాకాలం నాటికి ఆ డాబా ఇంట్లో తాశీల్దారుగారు అద్దెకుంటున్నారు కుటుంబంతో. ఒకనాటి ఉదయం బెరుగ్గా ఇంట్లో ప్రవేశించిన పదిహేనేళ్ళ అమ్మాయిని "కమలమ్మ కూతురివా ?" అని ప్రశ్నించింది, తాశీల్దారుగారి భార్య సుభద్ర.

"అవునండీ. అమ్మకి జ్వరంగా ఉంది. మీకు సాయం చేయమని పంపిందినన్ను."

వారం రోజులు గడిచాయి.

కమలమ్మకి బదులుగా ఆమె కూతురు శ్యామలే పనులు చేస్తూంది. పనిపూర్తి అయ్యాక సుభద్ర అందించిన గిన్నెలు తీసుకొని ఇంటికి వస్తుంది.

"మీ అమ్మకి జ్వరం తగ్గలేదా ?" ఓ రోజు సుభద్ర అడిగింది.

"తగ్గిందిగానండీ ! లేచి తిరగడం లేదు. లేస్తే కళ్ళు తిరుగుతాయట."

తల్లికి బదులు కూతురు రావడం సుభద్రకి సుఖంగానే ఉంది. ఆ పిల్లకి ఏ పని అయినా ఒడుపుగా చేసుకుపోగల చాకచక్యం ఉంది. పని శుభ్రంగా చేస్తుంది. ఆ పిల్లకి రాని పని గానీ, రానివంటగానీ లేదు. ఆ పిల్లకి వయసు ఎంత ఉంటుంది ? పదిహేనుకంటే ఎక్కువ ఉండదు. సరిగా ఆ వయసే ఉన్న తనకూతురు ఉష ఇంకా ప్రాకులు వదలలేదు. బ్రష్‌మీద పేస్ట్‌వేసి అందివ్వాలి !

ఆ పిల్ల ముఖం చూసినప్పుడల్లా సహజంగా మంచి మనసు కలిగిన సుభద్రకి చెప్పలేని జాలి. అయినా ఏం చేస్తుంది ? ఈ ప్రపంచంలో ఇటువంటి జీవితాలు ఎన్నో.

శ్యామల ఈ ఇంట్లో పని చేయడం వల్ల సుఖానికి బదులుగా కంపరంగా ఫీలవుతున్నది తాశీల్దారు గారి పెద్దకొడుకు రాజా. అతడి పేరు ఆనందమోహన్. కాని ఇంట్లో రాజాగా పిలువబడుతుంటాడు. ఆ పిల్ల తనను ఆశగా, తినేసేలా చూస్తుందని అతడి అభిప్రాయం. ఆ పిల్లని చూస్తే అతడికి చెప్పలేని అసహ్యం. ఏదో చవకరకం చీర కట్టుకుంటుంది. పొడుగూ పొట్టీకాని రకం. తిండిసౌఖ్యం లేకపోవడం వల్లనేమో ఎండిపోయినట్టుగా ఉంటుంది. ఆ ఒంటిరంగు కాస్త ఎరుపేగాని చెమటకారుతూ మురికి మురికిగా ఉంటుంది. తైలసంస్కారం లేక జుట్టురాగివర్ణానికి తిరిగి పీచులా కనిపిస్తుంది. చెవులు బోడి. ముక్కుబోడి. దరిద్రం మనిషి అందాన్ని మరుగున ఉంచేయగలదు. వికారంగా మార్చి వేయగలదు.

శ్యామల తనకి ఎదురుపడినప్పుడల్లా ముఖం ముటముట లాడించుకొంటూ తప్పుకొంటాడు.

పోల్కంపల్లి శాంతాదేవి

గదిలోకి టీ పట్టుకువస్తే "అక్కడ పెట్టి వెళ్ళు" అని కసురుకొంటాడు.

"పక్కింటి వాళ్ళతో పనిచేయించుకోవడం నాకేమీ నచ్చలేదమ్మా! వంటకు మనిషిని పెట్టుకోలేకపోయావా?" అని తల్లిని కోప్పడ్డాడు.

"వంటమనిషిని తగిలించుకొంటే ఊరికే అవుతుందా రాజా? తిండి, బట్టపెట్టి నెలకి వంద అడుగుతారు. ఇంకా వాళ్ళతో ఎన్నో అవస్థలు. ఏదో వీళ్ళకి మిగిలినవి ఇచ్చేస్తే అదే సంతోషం వాళ్ళకి. మనకి పని గడచిపోతుంది. ఇలా జరిగిపోతుంటే వంటమనిషిని తగిలించుకోవడం నాకేం ఇష్టలేదు."

"ఆ కమలమ్మ వస్తే తప్పుండేది లేకపోయేది. ఈ పిల్ల...ఏమిటో నాకు నచ్చలేదు."

"పెళ్ళి చేసుకొమ్మని అడిగిందా?" సుభద్ర నవ్వింది.

"దాని మొహం అడుగుతుంది! ఆ పిల్ల కళ్ళన్నీ నా మీదే ఉంటాయి. దిష్టి తగులుతుందేమోనని భయపడి చస్తుంటాను."

"మానే చూడనీ. మొగపిల్లాడివి. నీకేం భయంరా?"

"నాకేం భయం?" బింకంగా అన్నాడు.

"ఆ పిల్ల ఈ ఇంట్లో తిరగడం నాకు నచ్చలేదు."

"సరేలే. తల్లికి కాస్త నయమయ్యాక ఆవిణ్ణే రమ్మని చెబుతాను."

మరో వారం రోజులు గడిచినా కమలమ్మ లేవలేదు. ఒంట్లో అనారోగ్యం, సరైన మందులు లేకపోవడం, బలమైన తిండి లేకపోవడం—ఆవిడ అడ్డం పడిందే గాని లేచి తిరిగేలా కనిపించలేదు.

శ్యామలే వస్తూంది సుభద్ర ఇంటికి.

రాజాకి అసహ్యం పెరిగిపోతూంది రోజు రోజుకీ.

ఊళ్ళో వ్యాపించిన అంటు జ్వరాలు ఆ ఇంటికి సోకి ముందుగా సుభద్రే అడ్డం పడింది. వంట, వడ్డన మొదలైన పనులు చూచుకోవడమే కాక సుభద్రకి కాకవేయడం కాళ్ళు పట్టడం లాంటి ఉపచారాలు కూడా శ్యామలే చేయసాగింది.

శ్యామలకి తాసీల్దారుగారు భోజనానికి కూర్చున్నప్పుడు అట్టే భయంలేదు. ఆయనకు కావలసినది అడిగి పుష్టిగా భోజనం చేసారు. రుచులు మెచ్చుకొంటారు. ఎప్పుడు నేర్చుకొన్నావ్ ఇంత బాగా వంట చేయడం అంటారు.

రాజా భోజనానికి కూర్చున్నప్పుడు మాత్రం శ్యామలకి కాళ్ళు చేతులు వణకడం మొదలు పెడతాయి.

ఎప్పుడో పోట్లాట పెట్టుకొని మాటలు మానేసిన వాడిలా అతని పెదవులు విడవు! అతడికి ఏం కావాలో తనకు తెలియదు. వడ్డించి గిన్నెలు దగ్గరుంచేసి ఇవతలికి వచ్చేస్తుంది.

"మీ అబ్బాయికి వంట నచ్చనట్టుంది. సగం అన్నంలో చెయ్యి కడుక్కుని లేచారు." శ్యామల గొంతు వణికి కళ్ళలో నీళ్ళు నిండాయి.

"ఛ! ఏడవకు. వాడి తత్వమే అంత. నేను దగ్గరుండి కొసరి కొసరి తినిపిస్తే తప్ప వాడు కడుపు నిండా భోజనం చేయడు. నువ్వు బాగా వంట చేయగలవని వాళ్ళ నాన్నగారు మెచ్చుకోవడం లేదూ?" అంది సుభద్ర ఓదార్పుగా.

"మీ అబ్బాయికి ఏమేం ఇష్టమో చెప్పండి. అవే చేసి పెడతాను. ఆయన అర్ధాకలితో లేచిపోవడం నాకు బాగుండ లేదు."

ఆ రాత్రి రాజాకిష్టమైన అరటికాయ వేపుడు, ములక్కాడల పులుసూ చేసి వడ్డించి అక్కడే నిల్చుంది శ్యామల.

"వేపుడు బాగుందా? కొంచెం వేయనా?"

అతడు తలెత్తి శ్యామల వంక చూశాడు.


Phone No. 75250

*With the Best Compliments of*

# PRASAD & Company,

**PHARMACEUTICAL DISTRIBUTORS**

**Parkroad - VIJAYAWADA**

DISTRIBUTORS & STOCKISTS

| | |
|---|---|
| M/s May & Bakar (I) Pvt. Ltd. | M/s Pan-Pharma |
| ,, Dey's Medical Stores (P) Ltd. | ,, Auto Pharmaceuticals |
| ,, Themis Distributors (p) Ltd. | ,, Indian Process Chemical Laboratory Pvt. Ltd. |
| ,, Cipla Limited | ,, Martin & Harris |
| ,, Searle (India) Limited | ,, Schering U. S. A. |
| ,, Tata-Fison Pharmaceuticals | ,, Sira Pharmaceuticals |
| ,, Boehringer Knoll Limited | |

AND ALSO DRUGS CHEMICALS, TINCTURES AND COMMON TABLETS

*Sincere Service is our Motto*

"నీ మొహం లాగే ఉంది" అన్నాడు కటువుగా.

శ్యామల కళ్ళు నీళ్ళతో నిండిపోయాయి.

"ఇప్పుడు ఏడుపెందుకు అసహ్యంగా, అయినా నువ్వు జీతమిచ్చి చేయించుకొంటున్న వంట మనిషివి కాదుగా నీ మీద అధారిటీ చెలాయించడానికి! పక్కింటి వాళ్ళు మా అమ్మకు సుస్తీగా ఉందని ఏదో ఇంత దయ దలచి ఉడకేసి పెడుతున్నావు! అక్కడికే సంతోషించాలిమేం!" అన్నాడు వెటకారంగా.

"రాజాబాబు!" వణికే కంఠంతో పిలిచింది శ్యామల. "మేం పేదవాళ్ళం. గౌరవం అగౌరవం అని ఆలోచించే స్థితిలో లేదు మా కుటుంబం. జీతమిచ్చే వంటమనిషిగా పెట్టుకోండి నన్ను. నాకేం నామోషీ లేదు. అధికార పూర్వకంగానే చేయించుకోండినాతో."

"వంట మనిషివి కాస్త ఇంటి మనిషిగా మారడానికా?"

"పేదవాళ్ళం. మాకంత ఆశలు లేవు. మీ బోటివాళ్ళ పాదసేవ చేసుకొంటే కాస్త నూకలు దొరుకుతాయన్న ఆశలు తప్ప!"

"మరినన్ను ఎందుకలా చూస్తావు మధ్య?"

"మీరు ఎంతో అందంగా ఉంటారు. మిమ్మల్ని చూస్తుంటే మనసంతా ఏదో వెన్నెల నిండిపోయినట్టుగా ఉంటుంది. మిమ్మల్ని చూడడానికి కూడా అర్హత లేదంటారా?"

"చూడు! నాకేం పోదు. నీ దిగజారి తనమే బయట పడుతుంది." రాజా చెయ్యి కడుక్కొని లేచాడు.

సుభద్ర లేచి తిరిగే సరికి వారం రోజులు పట్టింది. ఈ వారం రోజులు శ్యామల చేసిన సేవకు ప్రతిఫలంగా ఒక కొత్తచీర, జాకెట్ గుడ్డ కొనిపెట్టింది సుభద్ర.

శుక్రవారం రోజు తలంటి స్నానంచేసి, కొత్తచీర కట్టుకొని సుభద్రకి దండం పెడదామని వచ్చింది శ్యామల.

పిల్లలు స్కూల్‌కి వెళ్ళి పోయారు. సుభద్ర ఎవరో స్నేహితురాలింటికి వెళ్ళింది. రాజా ఉన్నాడింట్లో, ఏదో రాసుకొంటూ.

"అమ్మేదా ?"

"లేదు ప్లీడరుగారింటికి వెళ్ళింది." రాజా తలెత్తుతూ అన్నాడు. గుమ్మం దగ్గర కొత్త చీరకట్టుకున్న శ్యామల కొత్తగా కనిపించింది. తలంటుకొన్న జుట్టు ఉంగరాలు తిరిగి నిగనిగలాడుతూంది. ముఖం గులాబీ పువ్వులా నిర్మలంగా ఉంది. కంటికొసలదాకా తీర్చినకాటుక రేఖ కళ్ళ అందాన్ని పెంచుతోంది. ఏకాంతంలో ఇలా ప్రవేశించడంతో ఇరవయ్యేళ్ళ అతడి యువ హృదయంలో ఏవో వింత ఆలోచనలు వచ్చాయి. వెను దిరిగి వెళ్ళిపోతున్న శ్యామలను చప్పున పిలుస్తూ "ఆగాగు! కాస్త టీ చేసిచ్చి వెడుదూ! తలనొప్పిగా ఉంది" అన్నాడు.

అతడి స్వరం అంత మృదువుగా వినిపించడం ఇదే మొదటిసారి శ్యామలకు. ఆశ్చర్యంగా ఒక్క క్షణం చూసింది అతడికేసి. మౌనంగా వంటింటివైపు నడిచింది.

రాజా వెనుకే వచ్చాడు.

"ఈ చీరనీకు బాగుంది" అన్నాడు చిరునవ్వు నవ్వుతూ.

జన్మ ధన్యమైనట్టు చూసింది శ్యామల.

"ఈ రోజు నువ్వు అందంగా ఉన్నావు!" సమీపించి ఆమె భుజాలమీద చేతులువేశాడు.

అతడి చేతులు, కళ్ళు ఎర్రగా మండుతున్నట్టు కనిపించాయి శ్యామలకి. అతడి వెచ్చటి ఊపిరి మెడమీద తాకింది.

శ్యామల కళ్ళు అరమోడ్పులు చేసి ముద్దు ముద్దుగా "బాగున్నానా! పెళ్ళిచేసుకొంటారా?" అని అడిగింది.

ఇంతసేపూ భుజాలని పట్టుకొన్నతకాస్తా గొంగళిపురుగుగా ప్రత్యక్షమైనట్టుగా త్రుళ్ళి పడాడు రాజా. కంపరంగా వదిలేశాడు శ్యామలని.

"[illegible] చేసుకోవాలి! ఇంత అపురూపమైన పెళ్ళాం నాకెక్కడ దొరుకుతుంది?" వెటకారంగా దీర్ఘంతీసి అక్కడి నుండి విసవిసా నడిచిపోయాడు.

శ్యామల ఒక నిట్టూర్పు విడిచింది. 'గొప్పవాళ్ళ మనసులు!'

ఆ మరురోజే ఒకదుర్ఘటన జరిగిపోయింది. క్యాంప్‌కి వెళ్ళిన నాన్నగారు అక్కడే గుండెపోటు వచ్చి చనిపోగా ఆయన శవాన్ని తీసుకువచ్చారు ఇంటికి.

పదిహేను రోజుల తరువాత సామాను లారీలో వేసి బస్సులో ఆ కుటుంబం స్వంత ఊరు వెళ్ళింది. అందరితో వీడ్కోలు తీసుకొని జీపుకో కూర్చోబోతూ రాజా అప్రయత్నంగా కమలమ్మ ఇంటివైపు చూశాడు. తడి కళ్ళతో శ్యామల రాజానే చూస్తూంది! ఇన్నాళ్ళ తన ప్రవర్తనకి క్షమార్పణ చెప్పుకోవాలనిపించింది రాజాకు. నువ్వంటే నాకు అసహ్యంలేదని చెప్పాలనిపించింది. కాని ఏదీ చెప్పకుండానే వెళ్ళి పోయాడు.

కాలచక్రంలో పదిసంవత్సరాలు గడిచి పోయాయి.

రాజా ఒక కంపెనీ మేనేజరుగా పనిచేస్తున్నాడు. తండ్రి పోయేప్పటికి బి. ఇ. రెండో సంవత్సరంలో ఉన్న అతడు అతి కష్టంతో చదువు పూర్తిచేయవలసి వచ్చింది. చెల్లెళ్ళ పెళ్ళిళ్ళు, తమ్ముళ్ళ చదువులు పూర్తి అయ్యే దాకా పెళ్ళిచేసుకోకూడదని నిశ్చయించుకోవడంవల్ల అతడింకా బ్రహ్మచారిగానే ఉన్నాడు. చిన్నచెల్లెలు పెళ్ళి చేస్తూనే అతడి బాధ్యత, ప్రతిజ్ఞ నెరవేరతాయి. ప్రస్తుతం అమె పెళ్ళికి కావలసిన కట్నం సమకూర్చడంలో ఉన్నాడు!

అతడికోసం సంబంధాలెన్నో క్యూలో నిలబడి ఉన్నాయి.

ఒక రోజు కంపెనీ ఆఫీసుకు వెడుతూనే బంగళా ముందు ఆవరణలో ఆగిన అందమైన కొత్తకారు చూసి ఆశ్చర్యపోయాడు రాజా. మామూలుగా ప్రొప్రయిటరుకారు నిలిచే చోట ఆ కారు ఆగి ఉంది.

స్ప్రింగ్ డోర్ తెరుచుకొని బాస్ గదిలో అడుగుపెడుతూనే స్థాణువులా ఆగిపోయాడు రాజా. బాస్ కూర్చొనే కుర్చీలో ఒక మెరుపు తీగలాంటి యువతి కూర్చొని ఉంది. నాజూకు. [illegible]గా ఉంది. [illegible]. కళ్ళజోడు. [illegible].

మరో కుర్చీలో కూర్చున్న బాస్ తలెత్తి చూసి చిరునవ్వు నవ్వాడు.

"గుడ్ మార్నింగ్, సర్!"

"మార్నింగ్! రండి, ఆనందమోహన్! ఈమె మా అమ్మాయి బిందు. ఎం. ఎ. ఈ రోజు నుండి ఈ కంపెనీ వ్యవహారాలు ఈమెకు అప్పగిస్తున్నాను. నా ఆరోగ్యం రోజు రోజుకు క్షీణిస్తూంది!"

అక్కడున్న మరో కుర్చీలో కూర్చొన్నాడు రాజా.

రాజా పరిచయం బిందుకుచేశాడు బాస్.


బిందు చిరునవ్వుతో చేయిచాచింది. అప్రయత్నంగా రాజా చేయి ముందుకు వెళ్ళింది. కలుసుకొన్నాయి ఇద్దరి చేతులు. కలుసుకొన్నాయి వాళ్ళ కళ్ళు. చేతులు విడిన కొంచెం సేపటికి కళ్ళు విడిపోయాయి.

మేనేజరు గదిలోకివచ్చాక చాలాసేపటి వరకు పనిలో నిమగ్నంకాలేకపోయాడు రాజా. మనిషికీ మనిషికి ఇంత దగ్గర పోలికలుంటాయా? ఆ కళ్ళు చూస్తే తనకి శ్యామల గుర్తు వచ్చింది. పాపం! శ్యామల ఎక్కడుందో ఇప్పుడు! పెళ్ళయి పిల్లలు కూడా అయి ఉంటారు. ఎలా చూసేది తనను! 'ప్రేమించమని అడిగినా? పెళ్ళిచేసుకొమ్మని అడిగినా?' ఆ మాటలు తనకెప్పుడూ గుర్తు వస్తాయి.

వారం రోజుల తరువాత ఒకనాడు సాయంత్రం బిందు చనువుగా ఆహ్వానిస్తూ, "ఒకసారి మా ఇంటికి రండి. ఆనందమోహన్!" అంది.

ఆవిడే ఇప్పుడు తన బాస్. తిరస్కరించలేకపోయాడు రాజా

బిందు డ్రైవ్‌చేస్తోంటే ఆమె కారులో




వాళ్ళ బంగళా ముందు దిగాడు రాజా. ఒక లక్షాధికారి ఇల్లు, తోట ఎలా ఉండాలో అలాగే ఉందా ఇల్లు, ఇంటి చుట్టూ తోట. అడుగడుగునా అందం, ఐశ్వర్యం వెదజల్లుతున్నాయి.

అతిథికి చేయవలసిన ఉచిత మర్యాదలు చేసి, బిందు అడిగింది. "కుటుంబంతో ఉంటున్నారా ?"

"అఁ"

"పిల్లలెందరు ?"
"బ్రహ్మచారినే. పెళ్ళి కాలేదింకా."
"ఫామిలీ అంటే..."
"అమ్మగారు, చెల్లెళ్ళు, తమ్ముళ్ళు..."

"మీరింతవయసుదాకా పెళ్ళిచేసుకోకపోడానికి...అడగకూడదనుకోండి. కాని, కుతూహలం..." అయ్యేసరికి స్వంత ఊళ్ళో ఉన్న పొలం కాస్త అమ్మివేశాం. చెల్లెళ్ళ పెళ్ళిళ్లు, తమ్ముళ్ళ చదువులు అయ్యేదాకా పెళ్ళిచేసుకోకూడదనుకొన్నాను. చేసుకోలేదు !"

"వాళ్ళ చదువులు, పెళ్ళిళ్ళు అయిపోయాయా ?" బిందు కొంటెగా అడిగింది.

"చిన్న చెల్లెలు పెళ్ళిచేస్తే నా బాధ్యత పూర్తి అవుతుంది."

"ఒక రోజు నన్ను మీ ఇంటికి తీసుకువెడతారా ?"

"తప్పకుండా !" అంతకంటే ఇంకేమనాలో, తెలియలేదు రాజాకు. ఆడదానికింద ఉద్యోగమైపోయినందుకు చిరాకుగా ఉంది.

"మీ ఇంటి అడ్రసివ్వండి. నాకు తీరికున్న రోజు చెప్పకుండా మీ ఇల్లు పావనం చేస్తాను !"

భుజాలు అందంగా కదిలిస్తూ నవ్వింది బిందు.

మొదట్లో రాజా యజమానిఎడ చూపే శ్రద్ధ. వినయం ప్రదర్శించేవాడు బిందు ఎడ. ఆమె ఇస్తూన్న చనువు అతడిలో మరో విధమైన శ్రద్ధను కలిగించింది. కొంటెగా చూసేది. రెండు అర్థాలతో మాటాడేది. తరుచూ ఇంటికి పిలిచి పార్టీ ఇచ్చేది. తనతో సినిమాలకీ, షికార్లకీ ఆహ్వానించేదాకా వచ్చింది ఆమె చనువు !

ఐశ్వర్యంతో, అందంతో కోరివస్తూన్న కాంత !

కాదనడానికేమీ కారణం కనిపించలేదు రాజాకు. ఆమె ఇస్తూన్న అవకాశాల్ని పూర్తిగా ఉపయోగించుకొంటున్నాడు రాజా. పిలిచినంత దూరం అడుగువేస్తున్నాడు.

బిందు తండ్రి వారం రోజుల నుండి మంచం దిగడంలేదు.

బ్లెడ్ ప్రెషర్. కూతురికి పెళ్ళిచేయకుండానే చచ్చిపోతానేమోనని బెంగ. తనకేం తక్కువ? ఈ ఆస్తి అంతా అర్పించి ఆమె కోరిన సంబంధం తేగలడు ! బిందు చిత్రమైన పిల్ల ఏ సంబంధాన్నీ మెచ్చలేదు. ఎవరినైనా ప్రేమించావా అంటే చెప్పదు. ఈ మధ్య మేనేజరు ఆనందమోహన్‌తో స్నేహంగా ఉంటుందికదూ ? అతడిని ప్రేమించానని చెప్పినా బాగుండేది ! వాళ్ళిద్దరికి పెళ్ళి చేసి తను నిశ్చింతగా కన్ను మూసేవాడు !

ఒకనాడు తన ఆరోగ్యం పరామర్శించడానికి వచ్చిన రాజాతో ఈ విషయమే చర్చించాడు ఆయన. "చీకటి వెలుగులు సమానంగా రుచి చూచిన జీవితమిది, ఆనంద్ ! డబ్బు లేకపోవడం ఎంతశాపమో నాకు తెలుసు. డబ్బు సంపాదించాలనే కోరికతో మా ఇంటి నుండి పారిపోయాను. బోల్డు డబ్బు సంపాదించాను. అందమైన స్త్రీని పెళ్ళిచేసుకొన్నాను. చక్కదనాల పిల్లని కన్నాను. డబ్బివ్వని సుఖం ఉండదని మురిసే తరుణంలో నా మూర్ఖాన్ని పటాపంచలు చేశాడు భగవంతుడు. ఏక్సిడెంట్‌లో నా భార్యాకూతురు పోయారు. అప్పుడు జీవితం ఎంత శూన్యంగా కనిపించిందో చెప్పలేను ! బిందు తిరిగి నాకంటి వెలుగైంది. ఆమెకు పెళ్ళిచేయకుండానే చచ్చిపోతానేమోనని బెంగగా ఉంది బాబూ ! నేను ఎన్నిక చేసిన వరుళ్ళెవరూ ఆమెకు నచ్చలేదు. ఆ బాధ్యత ఆమె మీద పెట్టాను !"

టీ తీసుకు పొమ్మని లోపలి నుండి కబురొచ్చింది రాజాకు.

సోఫాలో కూర్చొని అతడు టీ తీసుకొంటూంటే ఓరగా చూస్తూ అడిగింది బిందు, "నాన్న ఏమంటున్నారు మీతో ?"

రాజా చెప్పాడు. "ఇంతకీ అమ్మాయిగారు వరమాల ఎవరికి వేయనున్నారో ?"

అతడి కళ్ళలోని భావం చదువుకొన్న బిందు గడుసుగా నవ్వింది. "నీ మెడలో మాత్రం వేయనులే !"

"బిందూ !" రాజా ముఖం ఎర్రబారింది రోషంతో,

"నీతో సరదాగా ఉన్నాను. చనువుగా ఉన్నాను. అంతమాత్రంచేత నిన్ను పెళ్ళాడేస్తాననుకొన్నావా ?"

"అయితే నీ ప్రవర్తనకు అర్థం ?"
"అర్థం ఏంలేదు. కొంచెం కాలక్షేపం !"
"నాతో ఆడుకొన్నావా ?"
"అంతే అనుకో."

"బిందూ !" కోపంగా పిలిచాడు. "ఇంత అహం డబ్బుందనేనా ? అందుకే అయితే నువ్వు పశ్చాత్తాపపడే అవసరం తప్పకుండా వస్తుంది !"

"ఎందుకు పశ్చాత్తాపపడతాను, ఆనంద్ ? ఇంత అపురూపమైన పెళ్ళికొడుకు నాకిక దొరకడనా ?"

త్రుళ్ళి పడ్డాడు రాజా. ఒకనాడు ఇదేమాట తను శ్యామలని అన్నాడుకదూ ? ఇప్పుడు గాయపడింది తనైతే అప్పుడు గాయపడింది శ్యామల !

"నువ్వు నాకంటే ఎందులో గొప్పని ప్రేమిస్తాననుకొన్నావు ?"

"బిందూ !" రాజా తెల్లబోయిచూశాడు. "ప్రేమకు గొప్పతనం అవసరమా ?"

"మరి ఏది అవసరం ?" విసురుగా తల తిప్పి చురుగ్గా ప్రశ్నించింది బిందు "ఏది అవసరమని ఆరోజు శ్యామల ప్రేమను గడ్డిపోచలా తీసివేశావు? ఏది అవసరమని ఆమెను అంత చులకనగా చూశావు ?"

రాజా దిగ్భ్రమచెందాడు. "నీకు...నీకు శ్యామల తెలుసా ?"

"ఇటు చూడండి, రాజాగారూ ! కళ్ళు విప్పుకొని బాగా చూడండి. కట్టు బొట్టు మారిపోయినంతమాత్రాన మనిషినే మారిపోయానా ? ఈ కళ్లు మీకేసి ఎంత ఆశగా, అనురాగం నింపుకొనిచూసేవో మరిచిపోయారా ?"

"నువ్వు శ్యామలవా ?"

"శ్యామలనే! శ్యామల బిందు ఎలా అయిందని ఆశ్చర్యపోతున్నావా ? శ్యామసుందర్ మా బాబాయి చిన్నప్పుడెప్పుడో ఇల్లు విడిచి పారిపోయి గొప్పశ్రీమంతుడై తిరిగివచ్చాడు. ఎప్పుడొచ్చాడో తెలుసా ? ఆయన, భార్య కూతురుయాక్సిడెంట్‌లోపోయి ఆత్మీయతకోసం అలమటించిపోతూ మా ఇంటికివచ్చాడు. సరిగ్గా తన కూతురు బిందువయసేఉన్న నన్ను చూసి నాలో ఆయనకూతుర్ని చూచుకోవడం మొదలుపెట్టాడు, నన్ను తనతో తీసుకువచ్చి బిందుగా నాపేరు మార్చి చదువుసంధ్యలు చెప్పించాడు, ఇప్పుడర్థమైందా నా కథ ?"

"నువ్విప్పుడు నాకుచేస్తున్న అవమానం ఆనాటి నా ప్రవర్తన కారణంగా అయితే నువ్వు పొరపాటుచేస్తున్నావన్నమాట! నువ్వా పొరపాటుచేస్తున్నావన్నమాట! నువ్వానాడు ఉన్నంత హీనస్థితిలో లేను నేను. దరిద్రం ఎవరికైనా రోత కలిగించేదే. దాని కారణంగా ఆ మనుషుల్ని చూస్తే కూడా అసహ్యం కలుగుతుంది. నేనేం దరిద్రుడినికాదు. చదువుకొన్నాను. ఒక పెద్ద కంపెనీకి మేనేజరుగా ఉన్నాను. ఎవరిదగ్గరా అడుక్కుతినలేదు."

"నేనూ అడుక్కుతినలేదు. కష్టంచేసే తిన్నాను. ఆ రోజు నా కష్టానికి, ఈ రోజు మీ ఉద్యోగానికి పెద్ద తేడా కనిపించడంలేదు నాకు. ఈ ఉద్యోగం, హోదా మా వల్ల ఏర్పడినవే !"

"ఈ ఉద్యోగం, ఈ హోదా నాకెక్కడైనా దొరికేవే. అంత అర్హతలేని వాడిని కాదు !"

"అయితే ఇంకేం ? వదిలేయ్ ! మరోటి సంపాదించుకోవచ్చుగా ?" రెచ్చగొడుతున్నట్టుగా అంది.

## పిచ్చోడి తెలివి

విరిగిపోయిన ఒక కాలు చేత్తో పట్టుకొని కుంటుకుంటూ క్లినిక్‌లో ప్రవేశించి "చూడండి డాక్టరుగారూ నా కాలు విరిగిపోయింది" అన్నాడు శంకరయ్య దీర్ఘాలోచనలోవున్న డాక్టరు వులిక్కిపడి, "నా దగ్గరికి కాదు రావలసింది. ఎదురుగుండా యినపసామాన్లవాడున్నాడు వాడిదగ్గర కెళ్ళండి వెల్డింగ్ చేస్తాడు."

—యం. మహేశ్వర్.

"ఆ మాట నువ్వేం చెప్పక్కరలేదు రేపే నా రాజీనామా అందుతుంది నీకు !"

రాజా విసురుగా వెళ్ళిపోయాడు.

ం ం ం

"డియర్ రాజా !"

ఈ రోజు అందిన నీ రాజీనామా అంగీకరించాను. ప్రొప్రైటరు సీటు కాళీచేస్తున్నాను నీకోసం! ముహూర్తం ఎప్పుడు పెట్టించమంటావు? నాన్నతోవచ్చి మాట్లాడు!

తమాషాగా, నమ్మలేకుండాఉన్నావా ?

తొలి చూపు కలిగించే కలవరం, తొలి వలపులోని తీయదనం ఎన్నాళ్ళకైనా ఎవరైనా మరిచిపోగలం ? నేనూ మరిచిపోలేదు నాన్న ఏ సంబంధంతెచ్చినా అతడిని నీకు పోల్చుకొనేదాన్ని ఎవరూ నీకు సాటిగా కనిపించలేదు నువ్వు నాకెప్పుడూ రాజావే!

అనుకోకుండా నువ్వు మళ్ళీ కనిపించావు, ఇంకా బ్రహ్మచారిగానే

ఆనాడు మన మధ్య అడ్డు గోడ కాగిలిగిన దరిద్రం ఈ రోజులేదు

ఆనాడు కన్నెత్తి చూడడానికి కూడా అసహ్యంచుకొనే ఈ ముఖాన్ని ఇవాళ నువ్వు ప్రేమించగలిగావంటే నన్ను వరించిన ఐశ్వర్యమే కారణంకదా ? మనిషి విలువ డబ్బులోనేఉందా ? డబ్బులోఉందనే అనుకోవాలి మరి ! డబ్బుకు విలువెప్పుడు మరి? తాను కోరిన వస్తువు ఆ డబ్బువల్ల పొందగలిగిన రోజు! నేను ప్రేమించిన వ్యక్తిని నాకు ప్రసాదించిన ఈ డబ్బును నేనెప్పుడూ ప్రేమిస్తుంటాను.

వచ్చి నాన్నతో మాట్లాడతావుకదూ ?...

నీ బిందు

బిందుకోరినట్టుగా రాజా వచ్చి ఆమె తండ్రిని కలియలేదు. అతడు మరో ఉద్యోగ ప్రయత్నం చేసుకోసాగాడు. ఆ సంగతి తెలిసి బిందు విసురుగా అతడి ముందు వాలింది.

"నేను చెప్పిందేమిటి ? నువ్వు చేస్తున్నదేమిటి ?"

"నేను నీకింది ఉద్యోగినికాదుగా ?"

"కాకపోతే?"

"నీ ఐశ్వర్యంచూసి నిన్ను ప్రేమించాను కదూ ? ఐశ్వర్యం శాశ్వతమా మనిషికి ? నీ ఐశ్వర్యం నాది చేసుకొని వీధిలోకి నెట్టితే ఏంచేస్తావు ?"

"నువ్వంత రాక్షసుడివికావని నాకు తెలుసు."

"నీ సద్భావానికి నా థ్యాంక్స్ ! కాని, నువ్వు నీ గతాన్ని మరిచిపోయినా నేను మరిచిపోలేను. ఇవాళ నువ్వు బిందువైనా ఒకప్పుడు నువ్వు శ్యామలవనే సత్యం మాసేదికాదు. నువ్వు వేయబోయే 'వరమాల'మీద నాకంత వ్యామోహంలేదు. అది మరెవరి మెడలోనైనా అలంకరించు."

"రాజా !" ఖిన్నురాలైనట్టుగా చూసింది బిందు.

"నువ్వనుకొన్నంత తేలిక రకం మనిషిని కాదు. దరిద్రాన్ని అసహ్యించుకొన్నంత తేలికగా ఐశ్వర్యాన్ని ప్రేమించలేను. నువ్వు శ్యామలగా ఉన్నప్పుడు ప్రేమించిన వ్యక్తిని బిందుగా మారి ప్రేమించగలవనుకోవడం పొరపాటు. అంత అమాయకంగా నువ్వు నన్నిప్పుడు ఆరాధించలేవు. ఈనాడు నీ ఆలోచన వేరు. దృక్పధం వేరు. వెళ్ళు, శ్యామలా! నీకు తగినవాడిని ఎన్నుకొని జీవితం సుఖవంతంచేసుకో !"

బిందు కొయ్యబారినట్టుగా నిలబడిపోయింది.